గౌతంనగర్‌లో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ప్రచారం



మిర్జాల్‌గూడలో ఏకే మురుగేష్, చికెన్‌షాపు ఓనర్స్ అసోషియేషన్ ప్రతినిధులు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నేతలు



అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి
- మంగళహారతులతో నీరాజనం పలికిన ప్రజలు
- మర్రికి ముస్లింల సంపూర్ణ మద్దతు



అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరిలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అల్వాల్‌లో స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మర్రి రాజశేఖర్‌రెడ్డికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తిరిగి రాష్ట్రంలో కేసీఆర్ పాలన రావాలన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో పెండింగ్ సమస్యలు తీర్చడంతో గత ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే మల్కాజిగిరిలో సమస్యలతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నేమూరి శ్రీధర్‌గౌడ్, డిల్లీ పరమేష్, మల్లేషగౌడ్, జోలి సుధీర్, వీఎస్ రాజు, కన్నాగౌడ్, చంద్రశేఖర్, అతిక్‌పాషా, రాజేందర్, నర్సింగ్, నిర్మలరెడ్డి, జ్యోతిగౌడ్‌తో పాటు మైనార్టీ సోదరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

రానున్న ఎన్నికలలో మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉత్తంనగర్, దయానంద్‌నగర్ తదితర ప్రాంతాల్లో కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

వెంకటాపురంలో..

మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితకిషోర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బొహర కాలనీ, ఆర్టీసీ కాలనీ, లేక్ విల్లా ఎంక్లేవ్ తదితర ప్రాంతాల్లో ఆమె శుక్రవారం ప్రచారం నిర్వహించారు.

మర్రి గెలుపు ఖాయం

మల్కాజిగిరి: మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని జవహర్‌నగర్ కార్పొరేటర్ ఏకే మురుగేష్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి చికెన్‌షాపు ఓనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మిర్జాల్‌గూడ నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చికెన్‌షాపు ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు రాజు, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, కొండల్, తిరుమలరెడ్డి, ఖాసీం తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

గౌతంనగర్: బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్శితులై గౌతంనగర్‌కు చెందిన పలువురు బీజేపీ నేతలు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ నేతలు సాగర్‌ప్రసాద్, ఓంప్రకాష్, సంజయ్ కుమార్, రంజాన్ కుమార్, విపిన్ కుమార్, మనోహర్, భగత్, పుష్ప భగత్, బహదూర్, వికాస్‌లు ఉన్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, డివిజన్ ఇన్‌చార్జి నర్సింహయాదవ్ ఉన్నారు.



వెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబితాకిషోర్

ఆరు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు



బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో శుక్రవారం 27వ డివిజన్‌లో మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మితో కలిసి ఆయన గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తోందని, అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. బోడుప్పల్‌లో నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజల నుంచి స్పందన లభిస్తోందన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు బత్తుల సుగుణ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉట్కూరి శారద, మైసయ్య కాలనీవాసులు పాల్గొన్నారు.

మేయర్‌ను చేస్తానని మోసం చేశారు..



బోడుప్పల్: మంత్రి చామకూర మల్లారెడ్డి తనను మేయర్‌గానీ, డిప్యూటీ మేయర్‌గానీ చేస్తానని చెప్పి మోసం చేశారని బోడుప్పల్ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లతో కలిసి ఆయన శుక్రవారం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీపై అసమ్మతి రాగాలు బలంగా వినపడుతున్నాయన్నారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను సక్రమంగా వినియోగించకుండా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇదే విషయమై మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ప్రచార కమిటీలో తన పేరు లేకుండా చేసి కేవలం ఒక ప్రాంతానికి పరిమితం చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్, నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, బొమ్మక్ రమేష్, చెంచల నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయం



మేడిపల్లి: బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, కారు గుర్తుకు ఓటు వేసి మేడ్చల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగర పరిధిలోని 14, 24వ డివిజన్ కార్పొరేటర్లు పాశం శశిరేఖా బుచ్చియాదవ్, ఏంపల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ప్రచారంలో భాగంగా మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు పాశం బుచ్చి యాదవ్, అలవాల దేవేందర్‌గౌడ్, పప్పుల అంజిరెడ్డి, జావీద్‌ఖాన్, మల్లం వెంకటేశ్‌గౌడ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్: హబ్సిగూడ 11కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కేవీ హెచ్‌ఎంటీనగర్ ఫీడర్ పరిధిలో హైకోర్టు కాలనీ, బ్యాంక్ కాలనీ, 11 కేవీ కళ్యాణపురి కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఎన్‌జీఆర్‌ఐ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఇందిరానగర్, అంబేడ్కర్ నగర్, కళ్యాణపురి, సీతారామ కాలనీ, టీచర్స్ కాలనీ, రాఘవేంద్ర కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రామిరెడ్డి తెలిపారు.

కళాసిల్క్ ఎగ్జిబిషన్ కం సేల్ ప్రారంభం



లాలాపేట: తార్నాకలోని ఐఐసిటి స్టాఫ్ క్లబ్‌లో కళాసిల్క్ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శన, సేల్‌ను ఇటీవల ఏర్పాటు చేశారు. ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు వికాస్ జైన్ తెలిపారు. నగర ప్రజల అభిరుచి మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు స్వయంగా తయారు చేసిన రకరకాలైన పసందైన వస్త్రాలను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. వస్త్రాలతో పాటు కళాఖండాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రదర్శన ఈ నెల 27 వరకు కొనసాగుతుందన్నారు.

విద్యార్థులకు అంతరిక్ష పరిజ్ఞానం అవసరం



రామంతాపూర్: శ్రీచైతన్య పాఠశాలలో ఇటీవల నిర్వహించిన నాసా ప్రాజెక్టులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుక్రవారం సీఎస్‌ఐఆర్, ఐఐసిటీ శాస్త్రవేత్త సౌజన్య నాసా నమూనా బహుమతులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యాస్థాయి నుంచే విద్యార్థులకు అంతరిక్ష పరిజ్ఞానం అవసరం అన్నారు. పాఠశాల ఏటీఎం సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ, కో ఆర్డిటర్ మల్లికార్జునరాయుడు, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సూపర్.. ప్రపంచ కప్ నమూనా..

అల్వాల్: నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్రికెట్ ప్రపంచ కప్‌ల నమూనాను తయారు చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో కప్‌లను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. భారత్ ప్రపంచ కప్ ఫైనల్‌లో తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ హరిసింగ్, ఉపాధ్యాయులు నవ్‌షీర్ వారిని అభినందించారు.



కాంట్రాక్టర్ కావాలా.. పనిచేసే నాయకుడు కావాలా?



ఉప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్



హబ్సిగూడలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చేతనహరీష్

ఉప్పల్: ఉప్పల్‌లో బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ శుక్రవారం నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తు చూపిస్తూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ కావాలా.. పనిచేసే నాయకులు కావాలా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఉప్పల్‌లో విజయపురికాలనీ, హనుమసాయినగర్ తదితర ప్రాంతాల్లో మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో ఉప్పల్‌కు బీఆర్‌ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. కోట్ల రూపాయల తెచ్చి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ప్రారంభిస్తే ఇప్పటి వరకు పూర్తి చేయలేని అసమర్ధ ప్రభుత్వం అన్నారు. ఉప్పల్ డివిజన్ సూర్యానగర్ కాలనీ గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభాకర్‌కు స్వాగతం పలుకుతూ సత్కరించారు. శామీర్‌పేట ధర్మారెడ్డి, జెట్ట సుధాకర్, రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, డా.శిల్పారెడ్డి, ఫణిందర్, బాలచందర్, రెవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

హబ్సిగూడ: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ అన్నారు. బీజేపీ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్‌ను గెలిపించాలని కోరుతూ హబ్సిగూడలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కక్కిరేని హరీష్, బీజేపీ నాయకులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

మల్లాపూర్: ఉప్పల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ గెలుపు ఖాయమని మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ నేతలు శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌గౌడ్, నర్సింహ, రాములనాయక్, రాంచందర్ పాల్గొన్నారు.

మీనానగర్‌లో..

బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీందర్ సాగర్ ఆధ్వర్యంలో బ్రహ్మపురి కాలనీ, మీనానగర్ కాలనీలో ప్రచారం చేశారు. బీజేపీ నాయకురాలు సబిత, మంజు పాల్గొన్నారు.

నాచారంలో..

నాచారం డివిజన్ పరిధిలో ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ కమల పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బీజేపీ నేతలు ప్రచారం చేశారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆదరణ



రామంతాపూర్‌లో ర్యాలీతో ప్రచారం నిర్వహిస్తున్న బీఎల్ఆర్

కుషాయిగూడ: ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు విశేష ఆదరణ లభిస్తోందని మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆయన శుక్రవారం డివిజన్ పరిధిలోని భక్షిగూడలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. శుక్రవారం కావడంతో ప్రార్థనలు ముగించుకొని వెళ్తున్న ముస్లింలు మసీదుల వద్ద ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో హరినాథ్‌రెడ్డి, సత్తిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, భూపాల్‌గౌడ్, వెంకట్ రెడ్డి, నర్సింహరెడ్డి, రత్నమాల, భారతి, గంగారెడ్డి, బాబు, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

బీఎల్‌ఆర్‌తోనే ఉప్పల్ అభివృద్ధి సాధ్యం

మల్లాపూర్: బండారి లక్ష్మారెడ్డితోనే ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకుడు సాయిజెన్‌శేఖర్ అన్నారు. శుక్రవారం బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా మసీదుల వద్ద ప్రచారం చేశారు.

గెలుపే లక్ష్యంగా ప్రచారంలో వేగం

రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో వేగం పెంచిన బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి శుక్రవారం రామంతాపూర్‌లోని వాసవినగర్, రాంశంకర్‌నగర్, వివేక్‌నగర్, శ్రీనివాసపురం, ఓల్డ్ రామంతాపూర్‌లో కార్యకర్తలు, నేతలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన ప్రచారంలో టైలర్ షాపులో బట్టలు కుట్టి, టిఫిన్ సెంటర్‌లో పూరీలు వేసి ప్రచారంలో ఆకట్టుకున్నారు.



రామంతాపూర్‌లో డప్పు కొడుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ మసీదు వద్ద ప్రచారం చేస్తున్న సాయిజెన్‌శేఖర్

కాంగ్రెస్‌ను ఆదరించండి.. అండగా ఉంటా..



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతున్న ఉప్పల్ అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి

హబ్సిగూడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు విరక్తి చెందిరాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హబ్సిగూడ డివిజన్ పరిధిలో ఆయన ప్రచారం నిర్వహించారు.

కుషాయిగూడ: జరగబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలని సీపీఐ రాష్ట్రదర్శివర్గ సభ్యుడు వీఎస్ బోస్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా సీపీఐ నేతలు ఈసీఐఎల్ కంపెనీ వద్ద, డీఏఈ కాలనీలో ప్రచారం నిర్వహించారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్.శంకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మిద్దె గోపాల్‌గౌడ్, కంపెల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

కుటుంబానికి అండగా ఉంటా..

ఉప్పల్: ఉప్పల్ భరత్‌నగర్‌కు చెందిన సోమ నాగమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు శుక్రవారం కాలిపోవడంతో విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి బాధితులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ స్వర్ణరాజ్

కాప్రా: కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి మల్కాజ్‌గిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో 500 మంది అనుచరులతో కలిసి హస్తం గూటికి చేరారు.



ఉప్పల్ భరత్‌నగర్‌లో నాగమ్మను పరామర్శిస్తున్న కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి



స్వర్ణరాజ్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హన్మంతరావు